
కాల్వశ్రీరాంపూర్ : మండల కేంద్రంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు


జూలపల్లి : బతుకమ్మ ఆడుతున్న మహిళలు


ధర్మారం: కటికెనపల్లిలో 10 ఫీట్ల ఎత్తయిన బతుకమ్మ


ఓదెల : బతుకమ్మపై ఏర్పాటు చేసిన గౌరీదేవి ప్రతిమ


పెద్దపల్లిలో బతుకమ ఆడతున్న మహిళలు

# పుడమిపై పూల జాతర..

- వాడవాడలా పూలవనం • ఘనంగా సద్దుల బతుకమ్మ సంబురాలు..
- ఆనందంగా ఆడిపాడిన ఆడబిడ్డలు • సందడిగా మారిన పల్లెలు


పెద్దపల్లి రూరల్ : బతుకమ్మతో ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనివాస్‌గౌడ్ కుటుంబసభ్యులు


పెద్దపల్లి రూరల్ : కాసులపల్లిలో్ద బతుకమ్మతో సింగిల్ విండో చైర్మన్ దాసరి చంద్రారెడ్డి, సర్పంచ్ దాసరి పద్మ

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 22 : పూలను పూజించే సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన బతుకమ్మ వేడుకలు పుడమిపై పూల జాతరను తలపించాయి. ఉదయం నుంచే మహిళలు, యువతులు తీరొక్క పూలతో ఓర్పుగా బతుకమ్మలను అందంగా పేర్చారు. సాయంత్రం వేళలో కొత్త బట్టలు ధరించి గౌరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత ఎల్లమ్మ-గుండమ్మ చెరువు (మినీ ట్యాంక్‌బండ్), ప్రధాన కూడళ్లు, ఆలయాల ఆవరణల్లో బతుకమ్మలను ఉంచి ఆటపాటలతో హోరెత్తించారు. వందలాది మంది మహిళలు ఒకచోట చేరి ఆడిపాడారు. వాడవాడలూ బతుకమ్మలతో పూలవనాలను తలపించాయి. అనంతరం మినీట్యాంక్ బండ్‌లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. 'పోయిరా గౌరమ్మ.. పోయిరావమ్మా' అంటూ గౌరమ్మకు ఘన వీడ్కో లు పలికారు. సద్దుల పండుగ సందర్భంగా మహిళలు ఒకరికొకరు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. కొత్త సిబ్బి.. పాత సిబ్బి అంటూ సత్తులు పంచుకుని తిని సంతోషంగా సంబురాలు జరుపుకున్నారు. ఎల్లమ్మ-గుండమ్మ చెరువు వద్ద జరిగిన బతుకమ్మ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ మమతారెడ్డి, పలువురు మహిళా కౌన్సిలర్లు పాల్గొన్నారు. కోలాటమాడారు. పాటలు పాడి మహిళలు, యువతుల్లో ఉత్తేజాన్ని నింపారు. వేడుకల్లో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అనంతరం ఎల్లమ్మ-గుండమ్మ చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

**ఓదెలలో..**

ఓదెల, అక్టోబర్22: మండలంలోని సద్దుల బతుకమ్మ వేడుకలు వైభవంగా జరిగాయి. గ్రామాలన్నీ బతుకమ్మ పాటలతో మార్మోగాయి. పలు గ్రామాల్లో డీజే సౌండ్స్ పెట్టుకొని మహిళలు బతుకమ్మ పాటలతో కోలలతో నృత్యాలు చేశారు.

**జూలపల్లిలో..**

జూలపల్లి, అక్టోబర్ 22 : జూలపల్లి, కోనరావుపేట, కుమ్మరికుంట, పెద్దాపూర్‌లో నిర్వహించిన బతువేడుకలకు ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి హాజరయ్యారు. ఆయా గ్రామాల్లోని ప్రధాన కూడళ్లల్లో బతుకమ్మలు చేర్చారు. ఆట, పాటలతో హోరెత్తించారు. యువతులు దాండియాతో సందడి చేశారు. అనంతరం వాగులు, ఒర్రెలు, కుంటలు, చెరువులు, కాల్వల్లో బతుకమ్మలు నిమజ్జనం చేసి వీడ్కోలు పలికారు.

**కాల్వశ్రీరాంపూర్‌లో..**

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్22 : మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో ఎంపీపీ నూనేటి సంపత్, జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ శిరీష, సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపీటీ సీలు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

**సుల్తానాబాద్‌లో...**

సుల్తానాబాద్/సుల్తానాబాద్‌రూరల్,అక్టోబర్ 22: సుల్తానాబాద్ తో పాటు మండలంలో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. పొన్నమనేని బాలాజీరావు, వైస్ ఎంపీపీ కోట స్వప్న, మహిళా సర్పంచులు వీరగోని సుజాత, కాసర్ల అంజలి, కర్క తిరుమల, గడ్డం వసంత, కోడెం సురేఖ, కోలి పాక అరుణజ్యోతి, అనిత, లావణ్య, మొల్గూరి వెంకటలక్ష్మి, గుజేట్టి దేవమ్మ, కవ్వంపల్లి జమున, మూల స్వరూప, కోయ్యడ స్వప్న, పన్నాల స్వరూప, ఎంపీటీసీలు ఎర్రం విజయ, అనిత, లక్ష్మి, అనూష, నిర్మల, రాజమణి వేడుకల్లో పాల్గొన్నారు.

**పెద్దపల్లి మండలంలో..**

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 22:మండలంలో సద్దుల బతుకమ్మ సంబురాలు ఘనంగా జరిగాయి. ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనివాస్‌గౌడ్, చీకురాయి సర్పంచ్ బండారి త్రివేణి, సింగిల్ విండో చైర్మన్ మాదిరెడ్డి నర్సింహారెడ్డి, సర్పంచ్ మాదిరెడ్డి భాగ్యలక్ష్మి, కాసులపల్లి సింగిల్ విండో చైర్మన్ దాసరి చంద్రారెడ్డి, సర్పంచ్ దాసరి పద్మ వేడుకల్లో పాల్గొన్నారు.

ధర్మారం,అక్టోబర్22: మండలంలోని కటికెనపల్లిలో అనిల్ చొప్పరి అనిల్ 10 ఫీట్ల ఎత్తులో పేర్చిన బతుకమ్మ ఎంతగానో ఆకర్శించింది. బతుకమ్మలను నిమజ్జనం చేసిన అనంతరం మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు. ఎస్ఐ సత్యనారాయణ ,ఎస్ఐ-2 అశ్విని ఆధ్వర్యంలో పెట్రోలింగ్ నిర్వహించారు.


ధర్మారం: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ధర్మారం:ధర్మారంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి గుడి వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు